తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
4 ఆగస్టు 2025
పేజీలు : 08
Follow :



## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు సిఆర్‌పిఎఫ్ విద్యార్థులు

- జిల్లాస్థాయిలో పథకాల పంట
- విద్యార్థులు క్రీడలపై మక్కువ పెంచుకోవాలి
- సిఆర్పిఎఫ్ పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ



లోపలి పేజీలో..

## “చుండూరు” అమరవీరులకు
# ఘన నివాళులు

- బోడుప్పల్లో 337వ వారం అంబేద్కర్ కు జ్ఞానమాల
- దళిత,బహుజనుల అభివృద్ధికి ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలి
- అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు,నత్తి మైసయ్య

**బోడుప్పల్-జనంసాక్షి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్లో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నత్తి మైసయ్య ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి 337వ ఆదివారం జ్ఞానమాల ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా నత్తి మైసయ్య మాట్లాడుతూ ఆగస్టు 06,2025 నాటికీ చుండూరు మారణకాండ జరిగి 34 సంవత్సరాలు గడుస్తున్నా సందర్భంగా అమరవీరులకి నివాళులు అర్పిస్తున్నామని అన్నారు.అదేవిధంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలు నేటికి అమలు కావడం లేదని, సుమారు 80 ఏళ్ల ఈ స్వాతంత్ర భారత దేశంలో ఇంకా దళితుల పైన దాడులు, మానభంగాలు జరగడం దురదృష్టకరమని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పటిష్టంగా రాజ్యాంగాన్ని అమలు చేయకపోవడంతో ధనవంతుడు మరింత ధనవంతుడిగా పేదవాడు ఇంకా నిరుపేదగానే ఉన్నారని, బడుగు, బలహీన,దళిత బహుజనల అభివృద్ధి కోసం ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నత్తి మైసయ్య డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూ పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు బుగ్గ మైసయ్య, గరుగుల యాకయ్య, యేసు రాజు, చిల్ల అంజయ్య,సవరపు బయన్న తదితరులు పాల్గొన్నారు.

## గబ్బిలాల పేటలో అంగరంగ వైభవంగా బోనాల వేడుక.
### నైవేద్యాలు సమర్పించిన కాలనీవాసులు



**జవహర్ నగర్ ఆగస్టు 3 (జనంసాక్షి) :**
బోనాల వేడుకలు, దైవభక్తికి, దార్శనిక శక్తికి నిదర్శనాలని అమ్మవారి దయ ఉంటేనే జవహర్ నగర్ తద్వారా తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని గబ్బిలాల పేట వ్యవస్థాపకులు తురుగొండ రామన్న మాదిగ పేర్కొన్నారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గబ్బిలాల పేటలో అంగరంగ వైభోగంగా ఆదివారం బోనాల పండుగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామన్న. మాదిగ మాట్లాడుతూ పోచమ్మ తల్లి దయగల తల్లి అని అమ్మవారి దయవల్ల కాలనీతోపాటు జవహర్ నగర్ సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు. తల్లి దీవెనలతో కాలనీ ప్రజలే కాక కార్పొరేషన్ లోని ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని తెలిపారు. డప్పు వాయిద్యాలతో అమ్మవారికి బోనాలు సమర్పించి భక్తులు తమ మొక్కును తీర్చుకున్నారు. పోతరాజుల విన్యాసాలతో అద్యంతం శివసత్తుల నృత్యాలతో భక్తి పూర్వకంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలనీ పెద్దలు, గబ్బిలాల పేట వ్యవస్థాపకులు రామన్న మాదిగ, కరాటే రాజు, నాగభూషణం తో పాటు కాలనీ వాసులు శాగ. రాజ్ కుమార్, కొమురయ్య, మెడ. బాబు,మల్లేష్, మంద శ్రీనివాస్, మెడ స్వామి కాలనీ వాసులు తదితరులు మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం బోనాల జాతర

**- పిఎసి చైర్మన్ అరికపూడి**

**శేరిలింగంపల్లి, ఆగస్టు 3 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి, సాంప్రదాయాలకు రాష్ట్ర పండుగ బోనాల జాతర నిలువెత్తు నిదర్శనమని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు. ఈ మేరకు శ్రావణ మాసంలో బోనాల మహోత్సవాన్ని పురస్కరించుకొని శేరిలింగం పల్లి డివిజన్ పరిధి లింగంపల్లి విలేజ్ లోని శ్రీ నల్లపోచమ్మ అమ్మవారి దేవాలయం మరియు మహంకాళి అమ్మవారి దేవాలయంలో నిర్వహించిన బోనాల మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర ఎంబిసి చైర్మన్ జేరిపేటి జైపాల్, శేరిలింగంపల్లి డివిజన్ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్, మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, శేరిలింగంపల్లి సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తదితరులతో కలిసి ఆదివారం అమ్మవారి ఆలయాల వద్దకు చేరుకొని ఘనంగా పూజలు నిర్వహించడంతోపాటు అమ్మవారి తీర్థ ప్రసాదాలు తీసుకుని కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలు, తెలంగాణ ప్రజల ఆదరాభిమానాలు ప్రపంచంలో మరి ఎక్కడా లభించవని, అందుకే బోనాల పండుగ మహోత్సవం తెలంగాణ రాష్ట్ర పండుగగా గుర్తింపును సాధించిందని అన్నారు. కులమాతాలకతీతంగా, ప్రాంతాలకతీతంగా నగరంలో నివసిస్తున్న ప్రజలంతా అత్యంత భక్తి శ్రద్ధలతో ఆయాచోట్ల వెలిసిన అమ్మవారి ఆలయాలకు బోనాలను నైవేద్యంగా సమర్పిస్తూ ఒక గొప్ప సుహృద్భావ వాతావరణం కల్పించడం జరిగిందన్నారు. బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని శేరిలింగంపల్లి డివిజన్, మియాపూర్ డివిజన్ సహా యావత్ శేరిలింగంపల్లి నియోజకవర్గం ప్రజలందరికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. అమ్మవారి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో




విలసిల్లాలని, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ఈ సందర్భంగా అరికపూడి ఆకాంక్షించారు. ఆషాడం, శ్రావణ మాసాలలో నిర్వహించే బోనాల మహోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని వివిధ అమ్మవారి ఆలయాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులను కేటాయింపజేశానని అరికపూడి వివరించారు. తెలంగాణ ప్రజల పట్ల ఎంతో ఆదరాభిమానాలు కలిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గానికి ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నందుకు నియోజకవర్గ ప్రజల తరపున ముఖ్యమంత్రికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళా నాయకురాలు, కార్యకర్తలు, అభిమానులు, వివిధ కాలనీల అసోసియేషన్ ప్రతినిధులు, బస్తీ పెద్దలు పాల్గొన్నారు.

## సిఐటియు సమరశీల పోరాటాలు

- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్



లోపలి పేజీలో..

# జనావాసాల మధ్య ఎస్టీపిని నిర్మించోద్దు

- కాలనీ వాసులతో ర్యాలీలో పాల్గొన్న బీఆర్ఎస్ ఇంచార్జ్ పి.కార్తీక్ రెడ్డి




**రాజేంద్రనగర్, ఆగస్టు 3 (జనం సాక్షి) :** జనవాసాల మధ్య మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం సరైనది కాదని బి ఆర్ ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి అన్నారు. ఆదివారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గంధం గూడ 1వ వార్డు కేకే నగర్ 2, బృందావన్ కాలనీ, రంగారెడ్డి కాలనీ, విగ్నేశ్వర్ కాలనీ దత్తాత్రేయ కాలనీ, దాదాపు పది కాలనీ వాసులతో కలిసి ఆయన ధర్నాలో పాల్గొన్నారు. ఎస్టిపి కేంద్రం ఏర్పాటు చేస్తే దుర్వాసనతో పాటు కాలుష్యం పరిసరాల పరిశుభ్రత దెబ్బతినే అవకాశం ఉంటుందని మురుగు నీటి శుద్ధి కేంద్రం నుంచి దుర్వాసన వ్యర్థ పదార్థాలు పరిసర ప్రాంతాల వాతావరణాన్ని కలుషితం చేస్తాయని, ఎస్టిపి కేంద్రం ఏర్పాటు చేసే ముందు కాలనీల ప్రజల అభిప్రాయాలను తీసుకోవాలని వారి అభిప్రాయాలు మేరకు ప్రజా ప్రతినిధులు నడుచుకోవాలని కార్తీక్ రెడ్డి అన్నారు. గతంలో హైడ్రా పేరుతో ప్రజలని ఇబ్బందులకు గురిచేశారని, మూసీ సుందరీకరణ పేరుతో ఎఫ్టిఎల్, బఫర్ జోన్, అంటూ ఇండ్లు కూల్చివేతలు జరిపారని, కాలనీవాసులకు అండగా నిలిచి హైడ్రాని ఎదుర్కోవడం జరిగిందని అప్పుడు హైడ్రా పేరుతో మూసీ పరివాహక ప్రాంత ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొన్నారని, మళ్ళీ ఇప్పుడు ఎస్టిపి పేరుతో మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడానికి కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చి దాదాపు 19 నెలల్లోనే ప్రజా అగ్రహానికి గురైందని ఇక్కడి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీలోకి ఎవరి కోసం వెళ్లారని, ఆర్భాటం కోసమా ఇక్కడి ప్రజలు ఎస్టిపి నిర్మాణం వద్దని ఆందోళన చేస్తుంటే ఎమ్మెల్యే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. మోసపూరితమైన వాగ్దానాలతో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ పార్టీ అనతి కాలంలోనే ప్రజాగ్రహం చవి చూస్తుందని, కాలనీ ప్రజల గోడు పట్టించుకోకుండా ఎమ్మెల్యే నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఈ ప్రాంతంలో విద్యా అవకాశాల కోసం కళాశాలను ఏర్పాటు చేస్తామన్న ప్రభుత్వం నిర్ణయాన్ని మార్చుకుని మురికినీటి శుద్ధి కర్మాగారాన్ని ఏర్పాటు చేయడం చాలా దారుణమని హేయమైన చర్య అని కార్తీక్ రెడ్డి అన్నారు. ఇక్కడి ప్రజలకు అండ దండగా ఉంటానని ఎస్టీపి నిర్మాణం ఆపే వరకు వారికి అండగా ఉంటామని వారి తరపున న్యాయపోరాటం చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు రావుకోళ్ల నాగరాజ్, కార్యనిర్వాహక అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రాముడు యాదవ్, ఉపాధ్యక్షులు వెంకటేష్, కార్యనిర్వాహణ కార్యదర్శి జి. రవికుమార్, సుధాకర్ గౌడ్, యూత్ అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, మహిళా అధ్యక్షురాలు శాంతి నాయక్, శాంతి కుమార్, చంద్రశేఖర్, పాండు, పెంటయ్య యాదవ్, ఇస్మాయిల్, ఇంతియాజ్, సయ్యద్ హాజీ, జ్యోతి, మాధవి, రాధిక, దేవి, సుగుణ పాల్గొన్నారు.

## బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి మరింత కృషి చేయాలి

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య**



**శంకర్‌పల్లి ఆగస్టు 03(జనం సాక్షి) :** బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య పిలుపునిచ్చారు.రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షుడు బండమీది వెంకటయ్య సమక్షంలో చేవెళ్ల మండలం నూతన కార్యవర్గం ఎన్నికయింది. చేవెళ్ల నూతన అధ్యక్షుడిగా శేఖర్ గౌడ్, ఉపాధ్యక్షుడిగా చాకలి వెంకటేష్ ఆదివారం జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గ్రామ గ్రామాన నూతన కమిటీలు ఏర్పాటు చేసి బీసీ సంక్షేమ సంఘం బలోపేతానికి మరింత కృషి చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మన్నె వెంకటేష్, శంకర్పల్లి మరియు చేవెళ్ల మండల బీసీలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు సిఆర్‌పిఎఫ్ విద్యార్థులు ఎంపిక

**జవహర్ నగర్ ఆగస్టు 3 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర క్రీడ పాఠశాలలో నిర్వహించిన మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లాస్థాయి ఆథెలిటిక్స్ జూనియర్స్ సీనియర్ విభాగములలో స్థానిక సిఆర్పిఎఫ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 15 మెడల్స్ సాధించి ఐదుగురు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డి అపర్ణ తెలియజేశారు, విద్యార్థులకు విద్యుత్ తో పాటు ఉత్తమ మార్గాలను ఎంపిక చేస్తూ వారికి సరైన మార్గంలో శిక్షణ ఇస్తూ ఉత్తమమైన విద్యార్థులుగా తీర్చిదిద్దుతున్నామని అందులో భాగంగా క్రీడలకు సముచిత స్థానం కల్పిస్తున్నామని తమ పాఠశాల విద్యార్థులు క్రీడలలో జిల్లా, రాష్ట్ర, జాతీయ, స్థాయిలలో పాల్గొంటున్నారని ఉపాధ్యాయుల శిక్షణలో ఉత్తమ విద్యార్థులుగా ఉంటున్నారని తెలియజేశారు, ఈనెల నాలుగు ఐదు తారీకులలో జవహర్లాల్ నెహ్రూ స్టేడియం వరంగల్ లో జరిగే 11 వ రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స పోటీలలో పాల్గొంటారని ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ తెలియజేశారు, విద్యార్థులు ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ డి అపర్ణ,వైస్ ప్రిన్సిపల్ హరిశంకర్, హెడ్ మిస్సెస్ ఆశాజికుమార్, సీనియర్ ఉపాధ్యాయులు కిషోర్, వెంకటరాజు, ఈశ్వరరావు, అడ్మినిస్ట్రే ఆఫీసర్ వి చంద్రశేఖర్ సీనియర్ అకౌంటెంట్ సత్యనారాయణ తదితరులు ఎంపిక కాబడిన విద్యార్థులను అభినందించారు ముమ్ముందు ఎన్నో రాష్ట్ర జాతీయ స్థాయిలో పాఠశాలకు జిల్లాకు తగిన పేరు తీసుకురావాలని ఆశా భావం వ్యక్తం చేశారు.

## గండిపేట చెరువులో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

**రాజేంద్రనగర్, (జనంసాక్షి)** గండిపేట చెరువులో మృతదేహం లభ్యమైన ఘటన నార్సింగ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇన్స్పెక్టర్ హరికృష్ణ రెడ్డి తెలిపిన ప్రకారం హిమాయత్ సాగర్‌లో ఉద్యోగిగా పనిచేస్తున్న మునీర్ అలియాస్ ముజీబ్ మియా, చెరువులోని నీటి మట్టాన్ని పరిశీలించేందుకు వాటర్ పంప్ వద్దకు వెళ్లగా, అక్కడ గుర్తుతెలియని మృతదేహం లభ్యమైందని పోలీసులకు సమాచారం అందించాడు. వెంటనే ఘటన స్థలానికి చేరుకున్న నార్సింగి పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు.

మృతుడు వయస్సు సుమారు 40 నుండి 45 సంవత్సరాలు ఉండి, తెల్లటి టీ షర్ట్, బ్రౌన్ కలర్ లోయర్ ధరించి ఉన్నాడు. మృతుడు చేపలు పట్టేందుకు వచ్చిన సమయంలో ప్రమాదవశాత్తూ నీటిలో పడి మృతిచెంది నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. కేసు నమోదు చేసికొని మృతదేహాన్ని ఉస్మానియా హాస్పి టల్ శవ పరీక్షకు తరలించారు.మృతిని ఆచూకీ తెలిస్తే నార్సింగి పోలీస్ స్టేషన్ నెం.లకు 9490617189, 8712568341, 9491039034లకు సంప్రదించాలని ఇన్స్పెక్టర్ కోరారు.

## నందివనపర్తి లో ఘనంగా బీరప్ప భోనాల ఉత్సవాలు

**యాచారం, ఆగస్టు 03(జనం సాక్షి)**

యాచారం మండలం నందివనపర్తి గ్రామంలో బీరప్ప స్వామి బోనాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. శివ సత్తుల పునకాలు, పోతురాజు ల విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. బీరప్ప స్వామి ఆశీస్సులతో గ్రామం పాడిపంటలతో సస్యశ్యామలంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బిలకంటి శేఖర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజు నాయక్, కురుమ సంఘం నాయకులు నర్రే భాష, నర్రే శ్రీశైలం, నిట్టి బీరప్ప, గౌర శేఖర్,కులపెద్దలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సిఐటియు సమరశీల పోరాటాలు

**సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్**

**షాబాద్, ఆగస్టు 03(జనం సాక్షి):** కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై సిఐటియు సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నాగర గూడ కూడలి వద్ద సిఐటియు మండల నాయకులు వడ్డే అంజయ్య తో కలిసి సిఐటియు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ... కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తు ఇరవై తొమ్మిది గా ఉన్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకువచ్చారని, అందుకు ఫలితంగా ఎనిమిది గంటల పని విధానం పోయి పన్నెండు గంటలకు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు. ముఖ్యంగా చందన వెల్లి - ఐతాబాద్ పారిశ్రామిక ప్రాంతంలోని పరిశ్రమలలో నీ కార్మికులకు అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని, వారితో వెట్టి చాకిరి చేయించుకుంటూ అతి తక్కువ వేతనాలు చెల్లిస్తున్నారని, అయినప్పటికీ కార్మిక శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని అన్నారు. కార్మికులకు ఏ సమస్య ఏర్పడిన సిఐటియు ముందుండి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తుందని అన్నారు. కార్మికుల హక్కుల కోసం పాలకవర్గాలతో పోరాటం చేస్తూ కార్మికుల గుండెల్లో సిఐటియు ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ షాబాద్ మండల కార్యదర్శి భీమయ్య, రైతు సంఘం నాయకులు బాలరాజ్, షాబాద్ మండల సిఐటియు నాయకులు మానయ్య, సాయిలు, నర్సింలు పాల్గొన్నారు.

## మౌలాలీలో నవజాత శిశువు మృతదేహం లభ్యం

**మల్కాజిగిరి, ఆగస్టు 3(జనంసాక్షి) :** మౌలాలీలోని ఎస్పీ నగర్ ప్రాంతంలో ఒక నవజాత శిశువు మృతదేహం లభ్యం కావడం కలకలం సృష్టించింది. ఈ ఘటన ఆదివారం ఉదయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, పెట్రోలింగ్ చేస్తున్న పోలీసులు మౌలాలీ లోని శ్రీ ఉమా మహేశ్వరి వెల్డింగ్ వర్క్స్ ఎదురుగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ పక్కన ఒక మృతదేహం ఉన్నట్లు సమాచారం అందుకున్నారు.వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించగా, ఒకరోజు వయసు గల మగ శిశువు మృతదేహం కనిపించింది. ఈ శిశువుకు దుస్తులు లేవని,సుమారు ఒక అడుగు ఎత్తు,గుండ్రని ముఖం ఉన్నట్లు పోలీసులు తెలిపారు.

ఈ శిశువు జననాన్ని రహస్యంగా ఉంచి, కావాలనే వదిలిపెట్టినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. చుట్టుపక్కల వారిని విచారించినా మృతదేహం ఎవరిదో తెలియరాలేదు. పోలీసులు మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం సికింద్రాబాద్‌లోని గాంధీ ఆసుపత్రికి తరలించారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో పట్టుబడ్డ 527 నిందితులు

**శేరిలింగంపల్లి, ఆగస్టు 3 (జనంసాక్షి) :** సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధి ట్రాఫిక్ విభాగం పోలీసులు కమిషనరేట్ పరిధిలోని ఆయా ప్రాంతాలలో శనివారం రాత్రి నుండి వివిధ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన వీకెండ్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా 527 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం జరిగింది. ఈ మేరకు సైబరాబాద్ కమిషనరేట్ ట్రాఫిక్ విభాగం పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించిన వివరాల ప్రకారం...శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలలో భారీగా వాహనదారులు, వ్యక్తులు మద్యం సేవించి పట్టుబడడం జరిగింది. వారాంతపు డ్రంక్ అండ్ డ్రైవ్ స్పెషల్ డ్రైవ్ నిర్వహణలో భాగంగా శనివారం రాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించడం జరిగిందని, ఈ సందర్భంగా మద్యం సేవించి వాహనాల నడుపుతున్న వ్యక్తులు భారీగా పట్టుబట్టడం జరిగిందని తెలిపారు. మొత్తం 527 మంది వాహనదారులు, వ్యక్తులు మోతాదుకు మించి మద్యాన్ని సేవించి పట్టుబడగా ఇందులో 404 మంది ద్విచక్ర వాహనాల డ్రైవర్లు, 24 మంది ఆటో రిక్షా డ్రైవర్లు, త్రీ వీలర్ వాహనదారులు కాగా ఏకంగా 93 మంది కార్లను, ఇతర ఫోర్ వీలర్ లను నడుపుతున్న డ్రైవర్లు మరియు 06 మంది హెవీ వెహికల్ లను నడిపిస్తున్న డ్రైవరు ఉన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు. ఇందులో 456 మంది బ్లడ్ ఆల్కహాల్ కాన్సన్ట్రేషన్ తో పట్టుబడడం జరిగిందని, దీనిని కనిష్టంగా 200 ఎంజి/100 ఎమ్మెల్ నుండి గరిష్టంగా 500 ఎంజి/100 ఎమ్మెల్ గా పరిగణించడం జరుగుతుందన్నారు. ఇక ఇందులో 47 మంది నిందితులు మోతాదు స్థాయిని దాటి మద్యం సేవించడం జరిగిందని, అలాగే 301 ఎంజి/100 ఎమ్మెల్ నుండి 500 ఎంజి/100 ఎమ్మెల్ వరకు మద్యాన్ని సేవించి 24 మంది డ్రైవర్లు పట్టుపడడంపట్ల ట్రాఫిక్ విభాగం పోలీస్ అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పట్టుబడిన వారందరినీ హైకోర్టు లో ప్రవేశపెట్టి ఎవరైనా రోడ్డు ప్రమాదాలకు కారణమైనా..., హిట్ అండ్ రన్ చేసినట్లు తెలిసినా అరెస్టు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని, గరిష్టంగా పదేళ్ల జైలుశిక్ష పడే అవకాశంకూడా ఉంటుందని పోలీస్ అధికారులు తెలిపారు. 18 మంది నిందితులకు రెండు రోజులు, ఇద్దరికి మూడు రోజులు, మరో ఇద్దరికి నాలుగు రోజుల చొప్పున జడ్జి జైలు శిక్షను ఖరారు చేయగా 19 మంది వ్యక్తులు వివిధ చౌరస్తాలలో మద్యం పట్ల అవగాహనను కల్పించే విధంగా పనిష్మెంట్ ఇవ్వడం జరిగిందన్నారు.

## అన్నిరంగాల కళాకారులకు అవార్డుల ప్రదానం



**యాలాల్, ఆగస్టు 3 (జనంసాక్షి) :** లలిత కళా సమైక్య సాంస్కృతిక సేవా సంస్థ 31వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా 9 రాష్ట్రాలకు సంబంధించిన అన్నిరంగాల కళాకారులకు అవార్డుల ప్రధానోత్సవం త్యాగరాయ గానసభ చిక్కడపల్లి నందు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రుద్రరాజు పద్మరాజు ఎమ్మెల్సీ, సినిమా రంగ ప్రముఖులు శివాజీ రాజా, జనార్ధన్ రావు పాల్గొన్న ఈ కార్యక్రమంలో యాలాల మండల మాజీ ఎంపీపీ బాలేశ్వర గుప్తా గారికి తెలంగాణ ఉత్తమ ఎంపీపీ అవార్డును బహుకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారికి మూడు అడుగుల షీల్డ్, మెడలో సువర్ణ కంకణం, గోల్డ్ మెడల్‌తో సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు, మండల ప్రజలు బాలేశ్వర గుప్తా గారికి ఉత్తమ అవార్డు వచ్చినందుకు సంతోషం వ్యక్తం చేశారు.

# హెూటళ్లలో డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ల వాడకం

- నిబంధనల ఉల్లంఘనపై స్థానికుల ఆందోళన

**అబ్దుల్లాపూర్‌మెట్,ఆగస్టు 3 (జనంసాక్షి):** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కుంట్లూరు ప్రాంతంలోని పలు హెూటళ్లు నిబంధనలను ఉల్లంఘిస్తూ, గృహ వినియోగానికి ఉద్దేశించిన డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్లను కమర్షియల్ ప్రయోజనాల కోసం ఉపయోగిస్తున్నాయి. ఈ చర్య నిబంధనలకు విరుద్ధమే కాకుండా, భద్రతాపరమైన ప్రమాదాలకు కూడా దారితీస్తోంది. ప్రధాన చౌరస్తాలో బహిరంగంగా ఈ సిలిండర్లను ఉపయోగిస్తూ వంటలు చేస్తున్న హెూటళ్లు, ఒక్కో హెూటల్‌లో రెండు నుంచి మూడు డొమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తున్నాయి. ఇది గ్యాస్ కంపెనీలకు, ప్రభుత్వానికి ఆర్థిక నష్టాలను కలిగిస్తోంది. సాధారణ





వినియోగదారుల కోసం సబ్సిడీ రేటుతో అందించే ఈ సిలిండర్లను వాణిజ్య ప్రయోజనాల కోసం ఉపయోగించడం చట్టవిరుద్ధం , శిక్షార్హమైనచర్య. స్థానికులు ఈ విషయంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, గ్యాస్ శాఖ మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి, హెూటళ్లపై తనిఖీలు నిర్వహిం చాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ అ క్రమాల వల్ల సామాన్య పౌరులకు గ్యాస్ సరఫరాలో ఇబ్బందులు ఎదురవుతాయని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు ఈ సమస్యను తీవ్రంగా పరిగణించి, చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి

**హయత్ నగర్, ఆగస్టు 03 (జనంసాక్షి):** హయత్ నగర్ డివిజన్‌లోని పాత రోడ్డు అనుమగల్ లో స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, పారిశుధ్య కార్మికులకు వ్యక్తిగత సంరక్షణ పరికరాల కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నవజీవన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు సీజనల్ వ్యాధులు రాకుండా మన ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచే విషయం లో ప్రధాన భూమికను పారిశుధ్య కార్మికులు పోషిస్తారని వారు అన్నారు. వారి ఆరోగ్య పరిరక్షణనే ధ్యేయంగా ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాల కిట్లను పంపిణీ చేయడం జరిగింద వారు తెలిపారు. డివిజన్‌లో పారిశుధ్య కార్మికులు తమ విధులను నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించకూడదని, మీకు ఏ సమస్య వచ్చిన నా దృష్టికి తీసుకురావాలని వారు తెలియజేశారు. పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే మన పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శానిటే



షన్ సూపర్వైజర్ యాదయ్య, బీజేపీ సీనియర్ నాయకులు సంఘీ బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి ఎర్రవెలి సత్యనారాయణ, పారిశుద్ధ్య కార్మికులు, పాల్గొన్నారు.

# దైవచింతనతోనే మానసిక ప్రశాంతత

- ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు



**నిజాంపేట్ ఆగస్టు 3 (జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బౌరంపేట్ ఇందిరమ్మ కాలనీలోనీ నాగుల ఎల్లమ్మ తల్లి ఆలయంలో శ్రావణ మాస బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ శ్రావణమాసం బోనాల పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. వేద పండితుల ఆశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, నిజాంపేట్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, నిజాంపేట్ మాజీ కార్పొరేటర్లు ఆగం రాజు ముదిరాజ్, బాలాజీ నాయక్, తాజా మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ క్రిష్ణ, బెంబడి బుచ్చిరెడ్డి, నాచారం మురళి యాదవ్, సీనియర్ నాయకులు దర్శన్ రెడ్డి, ధర్మారెడ్డి, ఆకుల బాబు, పాక్స్ డైరెక్టర్లు అర్కల జీతయ, మహిపాల్ రెడ్డి, వార్డు ప్రెసిడెంట్లు కామేశ్వర రావు, సోమరాజు, నాయకులు బంటి, ప్రభాకర్ రావు భూషణ్, కోటయ్య, దిలీపు, ఎల్లయ్య పాల్గొన్నారు.

## బీఫార్మసీ పరీక్షల ఫలితాల రివాల్యుయేషన్కు దరఖాస్తుల ఆహ్వానం

**ఓయూ ఆగస్టు 03 (జనంసాక్షి):** ఓయూ పరిధిలోని బీఫార్మసీ పరీక్షల ఫలితాల రివాల్యు యేషన్కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నామని అధికారులు ఈరోజు తెలిపారు. బీఫార్మసీ (పీసీఐ) ఏడు, ఎనిమిదో సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్షల ఫలితాలపై రివాల్యుయేషన్కు దరఖాస్తు చేసుకోవాలనుకుంటే ఒక్కో పేపర్కు రూ. 800 చొప్పున చెల్లించి ఈనెల 5వ తేదీ లోగా, రూ. 200 అపరాధ రుసుముతో 7వ తేదీ వరకు టీఎస్ ఆన్లైన్ కేంద్రాల ద్వారా దర ఖాస్తు చేసుకోవాలని చెప్పారు.



అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభం

- ప్రారంభించిన మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి
- ఉప్పల్ శాంతినగర్‌లోని శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమాన్ ప్రారంభోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది



**ఉప్పల్ ఆగస్టు 03 (జనంసాక్షి):** ఆలయ కమాన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా ఉప్పల్ కార్పొరేటర్ మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి,ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి విచ్చేశారు. ఆలయ కమిటీ, కాలనీవాసులతో కలిసి ఆలయ కమాన్ ను రజిత పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో కాలనీ వాసులు, పాల్గొన్నారు.

## మేరా యువభారత్ వర్క్ షాప్




**ఉప్పల్ ఆగస్టు 03 జనంసాక్షి):** ఉప్పల్ జిహెచ్ఎంసి సర్కిల్ ఆఫీస్లో "మేరా యువభారత్" రంగారెడ్డి జిల్లా విభాగం ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య పథకాలపై వర్క్ షాప్ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి చీఫ్ గెస్ట్గు వచ్చిన వేణుగోపాల్ సెట్విన్ మేనేజింగ్ డైరెక్టర్ మాట్లాడుతూ. డిగ్రీ చదువుతున్న విద్యార్థులు, పూర్తి చేసిన టువంటి విద్యార్థులు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు చేపడుతున్న పథకాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యునిగా రామావత్ సక్రు నాయక్



**హయత్ నగర్, ఆగస్టు 03 (జనంసాక్షి):** భారత కమ్యూనిస్టు పార్టీ రం గారెడ్డి జిల్లా 17వ మహా సభలు మొయినాబాద్‌లో జరిగిన సభలో 65 మంది కౌన్సిల్ సభ్యులలో హయత్ నగర్ నివాసి రామావత్ సక్రు నాయక్ జిల్లా సెంటర్ నుంచి జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ ఎన్నికకు సహకరించిన రం గారెడ్డి జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు పానుగంటి పర్వతాలు, కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులు, ప్రతినిధులకు ఉద్యమ అభివందనాలు తెలియజేశారు.

## చిల్కానగర్ డివిజన్‌లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**ఉప్పల్ ఆగస్టు 03 (జనంసాక్షి):** ఉప్పల్ నియోజకవర్గంలోని చిల్కానగర్ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారు లక్ష్మారెడ్డి. కాలనీలో , బస్తీల్లో 1 కోటి 7 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించారు. ముఖ్య అతిథులుగా విచ్చేసి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి మరియు చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యురాలు బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వెంకట్ రెడ్డి నగర్‌లో కురుమ సంఘం భవనం ప్రారంభం

- ప్రారంభించిన ఉప్పల్ నియోజవర్గం ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి



**ఉప్పల్ ఆగస్టు 03 (జనంసాక్షి):** హబ్సిగూడ డివిజన్‌లోని అదివారం వెంకట్ రెడ్డి నగర్‌లో కురుమ సంఘం భవనంను మందుముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంది ఆగి రెడ్డి ,కురుమసంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఆర్‌కె ఎంటర్ప్రైసెస్ ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నిజాంపేట్ ఆగస్టు 03(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండి గల్ మున్సిపాలిటీ గండిమైసమ్మ చౌరస్తా సమీపంలో చౌరస్తాలో సింగు లూరి రాంబాబు నూతనంగా ఆర్ కె ఎంటర్ప్రైజెస్ ను ఆదివారం ప్రారం భించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై ఆర్ కె ఎంటర్ప్రై సెస్ ను ప్రారంభించారు..అనంతరం ఆర్‌కె ఎంటర్ప్రైసెస్ యాజమాన్య న్ని శాలువాతో సత్కారించి అభినందించారు. ఈ కార్యక్రమంలో సి ంగూలూరి రాంబాబు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ రాము గౌడ్, కొంపల్లి పట్టణ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ఏనుగుల శ్రీని పాటు పాల్గొన్నారు.



# యూనివర్సిటీలో ఘనంగా 4వ స్నాతకోత్సవం

- **956 మంది విద్యార్థులకు డిగ్రీలు, 21 మందికి బంగారు పతకాలు ప్రధానం**

**నిజాంపేట్ ఆగస్టు 4 (జనంసాక్షి) :** విద్యార్థులకు అభ్యాసం అనేది అభివృద్ధికి మార్గమని, ప్రపంచంలో ఎదుగుదలకు ప్రభావం చూపడానికి అది నేర్చుకోవడం అత్యంత అవసరం అని డాక్టర్ రెడ్డీస్ లేబొరేటరీస్ ఉపాధ్యక్షుడు, మేనేజింగ్ డైరెక్టర్ జీవీ ప్రసాద్ తెలిపారు. కుతుబుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహుదూర్‌పల్లిలోని మహేంద్ర యూనివర్సిటీ క్యాంపస్‌లో ఆదివారం మహేంద్ర యూనివర్సిటీ నాలుగవ స్నాతకోత్సవ ఘనంగా నిర్వహించారు. మొదట యాజమాన్యం ముఖ్య అతిథులతో జ్యోతి ప్రజ్వలన చేసి బయో టెక్నాలజీ ల్యాబ్ ఆనంద్ ప్రసాద్, ఆనంద్ మహేంద్ర సెంటర్ ఫర్ రిస్క్ మేనేజ్మెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా జీవి ప్రసాద్ మాట్లాడుతూ ఎన్నో కలలు, ఆశలతో ప్రపంచంలోకి విద్యార్థులు ,విద్యార్థినీలు అడుగు పెడుతుంటారని ఈ సమయంలో ఇతరులతో కలసి పని చేయడం, నేర్చుకోవడం చేయాలన్నారు. అవరోధాలు తొలగించే సముదాయాలను, కార్యాలయాలను నిర్మించాలన్నారు. ఆవిష్కరణలకు ప్రోత్సాహం ఇవ్వాలని ,ఒకే దిశగా వలస వెళ్లే పక్షుల్లా కలిసి నేర్చుకొని ఎదగాలన్నారు. స్వీయ నమ్మకాలను జయించగల సామర్థ్యం ఉందన్న విశ్వాసం ఉండాలన్నారు. జీవితంలో ఎదురయ్యే సవాళ్లు మనల్ని మనలా మారుస్తాయన్నారు. ఈ సందర్భంగా మహీంద్రా యూనివర్శిటీ ఛాన్సలర్ ఆనంద్ మహీంద్రా మాట్లాడుతూ ఉజ్వల భవిష్యత్తు రూప శిల్పులవలె తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని తెలిపారు. మెరుగైన ప్రపంచ నిర్మాణం వైపు అడుగులు వేయాలన్నారు. కరుణ, విమర్శనాత్మక ఆలోచన, నైతికత వంటి విలువలు అలవర్చుకోవాలన్నారు. విశ్వాసం, ఆచరణ అనేవి ప్రపంచాన్ని మార్చ గల శక్తివంతమైన సాధనాలన్నారు. విద్యార్థులు విలువలకు కట్టుబడి జీవించాలని కోరారు. సుస్థిరత, సమ్మిళితత్వం, న్యాయం వంటి వాటిపై ఆధారపడిన ప్రపంచాన్ని నిర్మించాలని ఉద్బోధించారు. మహీంద్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ యాజులూ మేదురి మాట్లాడుతూ భవిష్యత్తు విద్య దూరదృష్టి కలిగిన మనస్సుల చేత నిర్వచించబడుతుందన్నారు. వీళ్లు సంప్రదాయాలను సవాల్ చేయగలగాలన్నారు. గొప్పగా కలలు కనాలన్నారు.

మహీంద్రా యూని వర్శిటీలో అటువంటి ఆలోచనా శక్తిని పెంపొందిస్తున్నామని తెలిపారు. మా విద్యార్థులు కేవలం ఉద్యోగాల కోసం కాకుండా, సరికొత్త ప్రపంచ నిర్మాణానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ సంవత్సరం ఎంబీఏ (మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్), ఎల్ఎల్బీ (బాచిలర్ ఆఫ్ లా), ఎంఏ (మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్), బీటెక్ నానో టెక్నాలజీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఇది తొలి స్నాతకోత్సవం అన్నారు. అనంతరం మహీంద్రా యూనివర్సిటీ బోర్డు ఆఫ్ మేనేజ్‌మెంట్ సభ్యుడు, టెక్ మహీంద్రా సీఈఓ, ఎండీ మోహిత్ జోషి మాట్లాడుతూ విభాగాల మధ్య అనుసంధానం చేసే వాళ్లు, వ్యవస్థలను ప్రశ్నించే వాళ్లు, ఆవిష్కరణలు చేసేవాళ్ల అవసరం అధికంగా ఉందన్నారు. పరిశ్రమలతో సహకారం మరింత బలపడే దిశగా ముందుకు సాగుతోందన్నారు. టెక్ మహీంద్రా ఈ విషయంలో భాగం కావడం గర్వంగా ఉందని తెలిపారు. ఈ స్నాతకోత్సవంలో ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, లా, ఎడ్యుకేషన్ స్కూల్స్‌కి చెందిన 943 మంది విద్యార్థులకు, 13 మంది పీహెచ్‌డీ స్కాలర్లకు డిగ్రీలు ప్రదానం చేశా రు. 21 మందికి బంగారు పతకాలు అందజేశారు. ఈ స్నాతకోత్సవానికి విద్యార్థుల తల్లిదండ్రులు, అధ్యాపకులు, పాల్గొన్నారు.

## నిజాంపేట్ మున్సిపల్ అధికారులు చిరువ్యాపారులపై దౌర్జన్యాన్ని సిపిఐ ఖండిస్తుంది.

**సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్.**

**నిజాంపేట్ ఆగస్టు 3 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గంప్రగతి నగర్‌లో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు పేద ప్రజలు, చిరువ్యాపారులు, నోరులేని ప్రజల పై చేసిన దౌర్జనానికి వ్యతిరేకంగా ప్రగతి నగర్ ఏనుగు బొమ్మల చౌరస్తా వద్ద ఆదివారం నిరసన సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ బాచుపల్లి మండల కార్యదర్శి పాలబిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నోరులేని పేద ప్రజలు, చిరువ్యాపారాల మీద పిచ్చుకపై బ్రహ్మాస్త్రాన్ని ప్రయోగించినట్లుగా ఉందని, మున్సిపల్ అధికారులు చేసిన దౌర్జన్యని సిపిఐ పార్టీగా పూర్తిగా ఖండిస్తున్నామని అన్నారు. ఒక వైపు రత్నదీప్, మోర్ లాంటి సూపర్ మార్కెట్లు రోడ్డు పై ఆడంగా బైక్లు, కార్లు పెట్టిన, వైన్స్ షాప్ల ముందు బైక్లు పెట్టి రోడ్డుకు అడ్డంగా పట్టిన మున్సిపల్ అధికారులు పట్టించుకోరు, కానీ పేద ప్రజలు, చిరువ్యాపారాలు చెట్టు చాటున ఒకబండి పెట్టుకొని పండ్లు, పువ్వులు అమ్ముకుంటే వారి పై దౌర్జన్యం చేస్తారు అని గుర్తుచేశారు. రాజీవ్ గృహ కల్ప నుండి రాజధాని స్కూల్ కి వెళ్లే దారిలో సర్వే నెంబర్- 90,94 కొత్తగా రోడ్డును ఆక్రమించు కమర్షియల్ షాపులు వేశారని, మున్సిపల్ అధికారులకు ఎన్ని సార్లు పిర్యాదు చేసిన అటు వైపు చూడటం లేదన్నారు. కనుక చిరువ్యాపారుల పై వెంటనే ఆపాలని లేని పక్షంలో చిరువ్యాపారులందరిని సంఘటితం చేసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హేచ్చరించారు. ఈ కార్యక్రమంలో దాస్తగిరి, ఇమ్రాన్, పాషా, రామారావు తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటి కాలువలను శుభ్రపరచాలి : కళ్లెం నవజీవన్

**హయత్ నగర్, ఆగస్టు 03 (జనం సాక్షి)** హయత్ నగర్ డివిజన్ శుభోదయ కాలనీలో వరద నీటి కాలువలు చెత్తాచెదారంతో నిండి వర్షాలు పడినప్పుడల్లా వర్షపు నీరు రోడ్లపై నిలచి కాలనీవాసులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్థానిక డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి కి సమాచారం రావడంతో వారు సంబంధిత హైడ్రా సిబ్బందితో వరద నీటి కాలువలను పరిశీలించి, వెంటనే వరద నీటి కాలువలను శుభ్రపరచాలని హైడ్రా సిబ్బందికి వారు తెలిపారు.

## బిట్స్ పిలానీ, హైదరాబాద్ క్యాంపస్ 12వ కన్వోకేషన్ - 2025

**జవహర్ నగర్, ఆగస్టు 3 (జనంసాక్షి):** బిర్లా ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ (బిట్స్), హైదరాబాద్ క్యాంపస్ తమ 12వ వార్షిక కన్వోకేషన్‌ను ఆగస్టు 3న ఘనంగా నిర్వహించింది. ముఖ్య అతిథిగా భారత ప్రభుత్వ శాస్త్ర సాంకేతిక సలహాదారు ప్రొఫెసర్ అజయ్ కుమార్ సూద్ హాజరై విద్యార్థులకు స్ఫూర్తిదాయక సందేశం అందించారు. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి. రామగోపాల్ రావు, డైరెక్టర్ ప్రొఫెసర్ సౌమ్య ముఖర్జీతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సంవత్సరం 1200 మందికి పైగా విద్యార్థులకు డిగ్రీలు ప్రదానం చేశారు. గోల్డ్ మెడల్‌ను తరిమల విఙ్ఞేష్ రెడ్డి, సిద్ధార్థ్ యయవరం, సిల్వర్ మెడల్‌ను అర్ణవ్ యయవరం, బ్రోన్జ్ మెడల్‌ను అయుష్ భౌవాలా అందుకున్నారు. ఉత్తమ పీహెచ్‌డీ థీసిస్ అవార్డులు ముదే హేమాంజలి (బయోలాజీ), సునిత కుమావత్ (గణితం), గురురాజ్ ఎస్ (మెకానికల్), ప్రకాష్ కుమార్ శుక్లా (ఎకనామిక్స్)లకు లభించాయి. బిట్స్ రత్న అవార్డులను ప్రేమ జైన్, సిద్ మోకర్జీ, విశిష్ట సేవా పురస్కారాలను నవరత్న కోఠారి, రాకేష్ సూరి, పూర్వ విద్యార్థుల గౌరవాలను అమిత్ శేర్, ప్రశాంత్ రాయ్, విజయ్ కేడి తదితరులు అందుకున్నారు. హైదరాబాద్ క్యాంపస్ 48 కోట్ల రూపాయల విలువైన ప్రాజెక్టులు, 1150కి పైగా పరిశోధన పత్రాలు, 90 స్టార్టప్‌లు, 365 ప్రీ-ప్లేస్‌మెంట్ ఆఫర్లతో శాస్త్రీయ, సాంకేతిక రంగాల్లో దూసుకెళ్తోంది. వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రామగోపాల్ రావు మాట్లాడుతూ, బిట్స్ హైదరాబాద్ క్యాంపస్ పరిశోధనా విశ్వవిద్యాలయంగా ఎదుగుతూ దేశంలో ముందంజలో ఉందని తెలిపారు. డా. అజయ్ సూద్ విద్యార్థులు తమ జ్ఞానాన్ని సమాజ శ్రేయస్సు కోసం ఉపయోగించాలని సూచించారు. ఛాన్సలర్ డా. కుమార మంగళం బిర్లా, విలువలతో జీవిస్తే అభివృద్ధి స్వయంగా వస్తుందని అన్నారు.

## యువత చత్రపతి శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి

**బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు**



**శంకర్ పల్లి ఆగస్టు 03 (జనం సాక్షి) :** మండలంలోని గోపులారం గ్రామంలో చత్రపతి శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీశ్రీశ్రీ చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహాన్ని ఆదివారం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చత్రపతి శివాజీ ని ఆదర్శంగా తీసుకొని యువత ముందుకు సాగాలని సూచించారు.హిందూ సామ్రాజ్య స్థాపనలో చత్రపతి శివాజీ చేసిన కృషి అమోఘమని పేర్కొన్నారు. మహనీయుల జీవితాలను స్ఫూర్తిగా తీసుకొని నేటి యువత లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష సాధన దిశగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజభూపాల్ గౌడ్, రాష్ట్ర యువ మోర్చా అధ్యక్షుడు మహేందర్, చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, జిల్లా మాజీ అధ్యక్షుడు అంజన్ కుమార్ గౌడ్, శంకర్పల్లి మండల బిజెపి అధ్యక్షురాలు లీలావతి భయానంద్, మాజీ ఎంపీపీ బీర్ల నరసింహ, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రాములు గౌడ్, మునిసిపల్ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, గోపులారం మాజీ సర్పంచ్ పొడవు శ్రీనివాస్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర సహ య కార దర్శి తొండ యాదయ్య,శంకర్ పల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి బిజెపి నాయకులు ప్రభాకర్ రెడ్డి, వేసుదేవ్( కన్న ) చేకూర్త కృష్ణారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి మరియు శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## భక్తి మార్గమే.. ముక్తిమార్గం.

- **ప్రతి బంజారా ఇంట్లో భోగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలి**
- **మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్శ విఠల్ నాయక్**



**తాండూరు అగస్టు 3(జనంసాక్షి) :** భక్తి మార్గమే .ముక్తిమార్గమని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్శ విఠల్ నాయక్ అన్నారు. తాండూర్ బంజారా సమాజం ఆధ్వర్యంలో శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని బంజారాల ఆరాధ్యదైవం సేవాలాల్ ను స్మరించుకుంటూ ప్రతి బంజారా ఇంట్లో భోగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్శ విఠల్ నాయక్ స్వగృహం లో ఆదివారం భూ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వర్శ విఠల్ నాయక్ కార్యక్రమానికి హాజరై ఆయన మాట్లాడుతూ బంజారా సమాజంలో ఉన్న వారందరూ భక్తి మార్గం ఎంచుకోవా లన్నారు. శ్రావణమాసంలో ఇలాంటి కార్యక్రమాన్ని చేయడం చాలా ఆనంద దాయకమన్నారు. సభ్యులందరికీ మరో మారు శుభాకాంక్షలు తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం చేపట్టిన బంజారా సమాజం సభ్యులు అనిల్ రాథోడ్ ,గోపాల్ చౌహన్,లకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.జాటోత్ నెహ్రూ నాయక్ - కర్ణాటక స్టేట్ గోర్ సిక్వాడి గోర్ సేనా మీడియా వింగ్ కో ఆర్డినేటర్ ధనావత్ రాందాస్ నాయక్ - ఉమ్మడి రంగారెడ్డి జిల్లా గోర్ సేనా అధ్యక్షులు బంజారా సమాజ్ ఉప అధ్యక్షులు తాండూర్ రాథోడ్ అనిల్ నాయక్, వికారాబాద్ జిల్లా గోర్ సిక్వాడి నసాభీ ఆంగోత్ గోపాల్ నాయక్, చవాన్ చందర్ నాయక్, గోర్ సిక్వాడి కార్య కర్త రాము జాదవ్ నాయక్, గోర్ సిక్వాడి కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడాలి

**నాటిన మొక్కలను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉంది**



**మోమిన్ పేట ఆగస్టు 3( జనం సాక్షి) :** గ్రామాల్లో పల్లెలన్నీ పచ్చదనంతో కళకళలాడాలని ప్రతి ఒక్క నాటిన మొక్కను సంరక్షించుకునే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఆధారపడి ఉందని మాజీ ఎంపీపీ ఒగ్గు మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు ఆదివారం మండల పరిధిలోని మోరంగాపల్లి గ్రామంలో ఖాళీ ప్రదేశాల్లో మొక్కలను నాటారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి తరాలకు నేడు నాటిన మొక్కలు రేపటికి పళ్ళు ఫలాలు అందించి కాలుష్యాన్ని నిర్మూలించి ఆరోగ్యవంతమైన ఆలాజకరమైన వాతావరణాన్ని అందిస్తాయని ఆయన అన్నారు ప్రతి ఒక్కరిని ఇంటి పరిసరాల్లో మొక్కలను నాకాలని ఆయన చూపించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాణి ఫీల్డ్ అసిస్టెంట్ బిచ్చయ్య పంచాయతీ కరోబార్ ముల్లయ్య మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పులిగారి బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు